# పత్రికా ప్రకటన

తేది.06.08.2017.

## పోలీస్ కానిస్టేబుళ్ళుగా ఎంపికైన అభ్యర్థులు శిక్షణకు వెళ్ళేందుకు హాజరు

ఆంధ్రప్రదేశ్ స్టేట్‌లెవల్ పోలీస్ కానిస్టేబుళ్ల నియామక ప్రక్రియలో భాగంగా సివిల్ మరియు ఏ.ఆర్. (ఆర్మడ్ రిజర్వ్) పోలీస్ కానిస్టేబుళ్లుగా విజయవాడ సిటీకి ఎంపికైన అభ్యర్థులు శిక్షణకు వెళ్ళేందుకు ది.06.08.2017న ఏ.ఆర్. పోలీస్ గ్రౌండ్ నందు హాజరు కావడం జరిగింది.

మొత్తం 494 మంది అభ్యర్థులకు గాను 487 మంది అభ్యర్థులు హాజరవగా వీరికి ట్రైనింగ్ కిట్‌ను అందించి 9 నెలల పాటు శిక్షణ పొందేందుకు తిరుపతి, ప్రకాశం, ఒంగోలు, వెంకటగిరి, రాజమండ్రి, విజయనగరం మరియు విశాఖపట్నం పోలీస్ శిక్షణ కేంద్రాలకు బస్సుల ద్వారా పంపడం జరిగింది.

కార్యక్రమానికి హాజరైన విజయవాడ జాయింట్ పోలీస్ కమీషనర్ శ్రీ బి.వి. రమణకుమార్ ఐపిఎస్ గారు పోలీస్ కానిస్టేబుళ్ళుగా ఎంపికైన అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేసి, పోలీస్ శాఖలోకి రావడం ఒక సదావకాశంగా భావించాలని, అపదలో ఉన్న వారిని రక్షించడం, అన్యాయం జరిగిన వారికి న్యాయం చేయడంలో ముందుండి నిత్యం ప్రజల మధ్యలో విధులు నిర్వహించే పోలీస్‌కు ఇతర శాఖలతో పోల్చితే ప్రత్యేక అధికారాలు ఇవ్వడం జరిందన్నారు. 9 నెలల శిక్షణ కాలంలో నెల రోజుల పాటు శిక్షణ కొంత కష్టతరంగా ఉంటుందని, ఈ సమయంలో నిగ్రహాన్ని కోల్పోకుండా కష్టపడాలన్నారు. పోలీసు శాఖలో ఒకసారి మచ్చపడితే అది జీవితాంతం ఉంటుందని, అలాకాకుండా నిజాయితీ, పారదర్శకత, అంకిత భావంతో, సేవా దృక్పధంతో విధులు నిర్వహించే వారికి భవిష్యత్తులో మంచి ఫలితాలు ఉంటాయని తెలియజేస్తూ, పోలీసు విధి నిర్వహణలో విజయవాడ నగరానికి మంచి పేరు తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు.

విజయవాడ అడ్మిన్ డిసిపి శ్రీ జె.బ్రహ్మారెడ్డి ఐపిఎస్ గారు మాట్లాడుతూ... కాంపిటీషన్ తట్టుకుని కష్టపడి ఉద్యోగం సంపాదించిన విషయం అభ్యర్థులు గుర్తుంచుకొని మసలుకోవాలని అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలియజేశారు. 9 నెలల శిక్షణ కాలంలో మీలో ఉన్న లీడర్‌షిప్‌ను ప్రదర్శించే అవకాశం కలుగుతుందన్నారు. సైబర్ నేరాలు పెరుగుతున్న నేపథ్యంలో నేరస్థులను పట్టుకునేందుకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం పోలీస్ శాఖలో విరివిగా ఉపయోగించడం జరుగుతుందని తెలియజేశారు. శిక్షణ కాలంలో కష్టపడితేనే రాటుదేలుతారన్నారు. అభ్యర్థులు గతాన్ని విడనాడి స్నేహభావం, క్రమశిక్షణతో, నీతి, నిజాయితీతో వ్యవహరించి, రాష్ట్రంలో విజయవాడ సిటీ పోలీసులు ఉత్తమ పోలీసులని పేరు తీసుకువచ్చి, నగరం యొక్క గొప్పదనాన్ని చాటాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విజయవాడ సిటీ పోలీస్ శాఖ తరపున మొట్టమొదటి సారిగా అభ్యర్థులకు మధ్యాహ్నం బోజనం ఏర్పాట్లు చేయడం జరిగింది.

కార్యక్రమాన్ని సిటీ ఆర్మడ్ రిజర్వ్ ఏసిపి శ్రీ కె.కోటేశ్వరరావు ముందుకు నడిపించగా కార్యక్రమంలో ఏ.ఓ. శ్రీ రాజాభాస్కర్, పోలీస్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

-- xx --